## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:231 | బుధవారం మార్చి 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మీ సాయం మాకక్కర లేదు..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హార్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు.యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభిం

# స్వామి వారి ముందే కుప్పిగంతులు .

**శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నకిలీ టికెట్లు హల్చల్ చోద్యం చూస్తున్న అధికారులు .**




**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టి రమేష్ మార్చి 17.**

"ద్వారకాతిరుమల టికెట్ స్కామ్‌లో బిగ్ ట్విస్ట్... ఐపిసి 409, 420 కేసులు నమోదు ఒకరు అరెస్ట్... రమణరాజు కుమారుడు పరారు... హనుమంతుడి వద్ద రహస్య చర్చలపై అనుమానాలు!" ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వెలుగులోకి వచ్చిన నకిలీ దర్శనం టిక్కెట్ల స్కామ్ రోజు రోజుకు సంచలన మలుపులు తిరుగుతోంది.

2లో..



## కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

- ఆఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి
- పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్

2లో..

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్



అమరావతి: మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈనెల 31లోపు బకాయిలు చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఇప్పటికే వడ్డీతో పన్ను చెల్లిస్తే తదుపరి బిల్లులో మినహాయింపు ఇస్తామని తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ జీవో నంబర్ 58 జారీ చేశారు.

# ఒక్కో కుటుంబానికి కలిగే లబ్ధి ఎంతో లెక్కలతో చెబుతాం: భట్టి

₹

కుటుంబాల వారీగా లబ్ధి: ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎంత మేర ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందో త్వరలోనే లెక్కలతో సహా వివరిస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు.

ఉచిత విద్యుత్: రాష్ట్రంలో ఇప్పటికే 53 లక్షల మందికి 'గృహ జ్యోతి' పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.



2లో..

## వివేకా హత్య కేసు..

**నిజాలు దాచేందుకు వైకాపా యత్నం: మంత్రి అనగాని**



2లో..

## పీసీసీ అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని నియమించాలి: కోమటిరెడ్డి



హైదరాబాద్: టీపీసీసీ పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిని చేయాలన్నారు. ఆయన ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ అని కొనియాడారు. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని.. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారన్నారు. ఆయన పీసీసీ చీఫ్ అయితే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 100 సీట్లు వస్తాయని పేర్కొన్నారు.

## ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలి: మంత్రి లోకేశ్

- లక్ష్యం: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ఏకైక లక్ష్యం కావాలి.
- పెట్టుబడులు: గత 20 నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయి.
- ప్రముఖ సంస్థలు: గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిత్తల్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు మొగ్గు చూపాయి.
- సింగిల్ ఎజెండా: ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా అధికారులు పని చేయాలి.
- ప్రాజెక్టుల గ్రౌండింగ్: కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, ఆ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలి.




2లో..

## జగన్‌కు ధైర్యముంటే అభిశంసన తీర్మానానికి మద్దతివ్వాలి: షర్మిల



2లో..

## ఈ అమ్మాయిలు నిజం కాదు..

**రాత్రివేళ వచ్చే అలాంటి యాడ్స్‌తో జాగ్రత్త: సజ్జనార్**



2లో..

## కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. " కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# డిగ్రీ విద్యార్థులు ప్రత్యేక వేసవి కాల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి







**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 17:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల, ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం 7 రోజుల వేసవి కాల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. నరేందర్ రెడ్డి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి-యువరాజ్, పాత మంచిర్యాల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు మంగళవారం రోజున ప్రారంభించారు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ అంశాలపై ఏడు రోజులు, అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ లు, ఎం. కుమారస్వామి, కె. రాజయ్య, కళాశాల స్టాఫ్ సెక్రెటరీ ఆర్. గోపాలకృష్ణ, ఎన్సిసి ఆఫీసర్ జాడి మహేష్ కుమార్, రసూల్, కరుణాకర్, రాజు, పాల్గొన్నారు

# హైకోర్టున్యాయమూర్తి భీమపాక నగేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్.





**జన సముద్రం న్యూస్ మార్చ్17 రామావరఘుల బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భద్రాచలం పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ గారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఐటీసీ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సంక్షిప్తంగా వివరించారు.

# వాణిజ్య సిలిండర్లలోకి గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్.. ముఠా అరెస్టు



హైదరాబాద్: బండ్లగూడలోని గోదాముల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. గృహవినియోగ సిలిండర్ల నుంచి గ్యాస్‌ను తీసి.. వాణిజ్య సిలిండర్లలోకి ఈ ముఠా నింపుతున్నట్లు గుర్తించారు. 96 డొమెస్టిక్ సిలిండర్లు, 58 వాణిజ్య సిలిండర్లు, 50 చిన్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ రీఫిల్లింగ్ చేసే యంత్రాలు, ఇతర సామగ్రిని కూడా పట్టుకున్నారు.

# రాష్ట్రంలో 14 వేల టన్నుల

మొదటి పేజీ తరువాయి
మంగళగిరి: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.
కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలి: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి
మంగళగిరి: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ (ఛీుతీు ాశీసివంష్ట్ర) అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు(ూూాజుణదీ) నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.
కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ధైర్యముంటే అభిశంసన తీర్మానానికి మద్దతివ్వాలి: షర్మిల

మొదటి పేజీ తరువాయి
విజయనగరం: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ధైర్యముంటే సీఈసీ జ్ఞానేశ్వర్‌పై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలని ఏపీసీసీ చీఫ్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె.. వైకాపా ఎంపీలు ఇండియా బ్లాక్ ఎంపీలతో కలిసి సంతకాలు పెట్టాలని, అభిశంసనకు మద్దతిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. " రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోంది" అని షర్మిల ఆరోపించారు.ద

# వివేకా హత్య కేసు..

## నిజాలు దాచేందుకు వైకాపా యత్నం: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి
అమరావతి: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిజాలు దాచేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. చెల్లెలు సునీత బాధపై స్పందించకుండా నిందితుడితో ప్రెస్‌మీట్ పెట్టిస్తారా?అని ప్రశ్నించారు. బాబాయ్‌ను చంపిన వారిని కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " ఐదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు వాస్తవాలను జగన్ ఏమార్చారు. అధికారం పోయాక బలప్రదర్శన చేస్తున్నారే తప్ప ప్రజలపై ప్రేమ లేదు. జగన్ చెప్పే అబద్ధాలు నమ్మకుండా ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు" అని అనగాని అన్నారు. ఈ సందర్భంగా వివేకా హత్యపై జగన్, అవినాష్‌రెడ్డి వ్యాఖ్యల వీడియోలు ప్రదర్శించారు.

# ఈ అమ్మాయిలు నిజం కాదు..

మొదటి పేజీ తరువాయి
మారుతున్న పరిస్థితుల రీత్యా ఒంటరితనానికి అలవాటు పడే యువతను లక్ష్యంగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు హైదరాబాద్ నగర పోలీసులు. ఇందులో భాగంగా "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ యువతను ఆకర్షించే రీతిలో సోషల్ మీడియాలో వస్తోన్న యాడ్స్‌పై ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. అయితే, దీని వెనుక ఉన్నది తీయని మాటలు కాదు.. నిలువునా దోపిడీ చేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

**వీడియో కాల్ చేశారో.. అంతే!**

"యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలే. మాయమాటలకు బుట్టలో పడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లే. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయి. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేశారో.. ఇక అంతే. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ చేస్తూ సెక్స్‌టార్షన్‌కు దిగుతారు. దీంతో పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం.

**మోసపూరిత ప్రకటనలపై కఠిన చర్యలు**

యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు అవ్వరు.. ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువును దెబ్బతీసే భారీ కుట్ర దాగి ఉందని తెలుసుకోండి. క్షణికావేశంలో గుర్తు తెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకొని మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు. రాత్రి వేళల్లోనే ఈ తరహా యాడ్స్ దర్శనమిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండండి. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఈ తరహా సైబర్ వలలో చిక్కుకుంటే.. పరువు పోతుందేమోనని భయపడొద్దు. తక్షణమే 1930 టోల్ ఫ్రీ

# కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

మొదటి పేజీ తరువాయి
అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన
మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఎ÷-గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది.

# ఒక్కో కుటుంబానికి కలిగే లబ్ధి ఎంతో లెక్కలతో చెబుతాం: భట్టి

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు.
గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు.

# స్వామి వారి ముందే కుప్పిగంతుల .

మొదటి పేజీ తరువాయి
61 నకిలీ టిక్కెట్లు బయటపడటంతో భక్తుల విశ్వాసం దెబ్బతిన్న ఈ కేసులో పోలీసులు ఐపిసి 409 (నమ్మక ద్రోహం), 420 (మోసం), 468, 471 వంటి కీలక సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ఒక వ్యక్తిని వేగువాడ గ్రామానికి చెందిన మేక సతీష్ పోలీసులు అరెస్ట్ చేయగా, మరో కీలక నిందితుడు ఏఈఓ రమణరాజు కుమారుడు రాజు పరారీలో ఉండటం కేసును మరింత హైటెన్షన్‌లోకి నెట్టింది. ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేస్తుండగా, ఈ స్కామ్‌ను మొదటగా బయటపెట్టిన సూపరింటెండెంట్ రామారావు పాత్ర కీలకంగా నిలిచింది. రూ.200 దర్శనం టిక్కెట్ల కౌంటర్‌ను కేంద్రంగా చేసుకుని నకిలీ టిక్కెట్లు తయారు చేసి, స్కానర్ల ద్వారా కూడా పాస్ చేసి భక్తులను లోపలికి పంపించినట్లు ఆరోపణలు రావడం, హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వినియోగం జరిగినట్టు సమాచారం వెలువడటం ఈ దందా వెనుక పక్కా నెట్‌వర్క్ ఉందన్న అనుమానాలను బలపరుస్తోంది. ఇదిలా ఉంటే, హనుమంతుడు వద్దకు పెద్ద అధికారులు, ప్రభావశీల వ్యక్తులు వెళ్లి రహస్యంగా చర్చలు జరుపుతున్నారన్న ప్రచారం గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది.కేసును చీకటి కోణంలోకి మళ్లించే ప్రయత్నాలా? లేక అసలు నిందితులను కాపాడే ప్రయత్నమా? అన్న సందేహాలు భక్తుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. ముఖ్యంగా కీలక నిందితుడు ఇంకా అరెస్ట్ కాకపోవడం, ఇప్పుడు రహస్య భేటీల వార్తలు రావడం అందరూ కలిపి కేసుపై మరింత అనుమానాలు పెంచుతున్నాయి. "దేవుడి పేరుతో మోసం చేస్తే క్షమించం... కానీ దానిని కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తే సహించం" అని భక్తులు మండిపడుతున్నారు. ప్రస్తుతం అందరి చూపు ఒక్కటే---పోలీసుల దర్యాప్తు నిజంగా అసలు మాస్టర్‌మైండ్‌ను బయటపెడుతుందా? లేక ఈ సంచలన స్కామ్ చీకటిలోనే మాయం అవుతుందా.? మరొక తర్వాత భాగంలి మీ జన సముద్రం స్పెషల్ స్టోరీ

# సమాజానికి చీడలా.. డ్రగ్స్ మహమ్మారి !

ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్-ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్
మార్చి 17, 2026:





ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ తో కలిసి సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని తెలిపారు. వెంకట్రావుపేట, దౌడపల్లి, చందారం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పట్టాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద చెత్తను రోడ్లపై, మురుగు కాలువలలో వేయకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లక్షట్టిపేట మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న వేసవిలో ప్రజలకు నిరంతరంగా నీటిని అందించే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగుతో మరింత ఆరోగ్యం,

**•తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్
మార్చి 17, 2026:





ప్రకృతి వ్యవసాయ సాగుతో ప్రజల జీవన ప్రమాణాన్ని మరింత పెంపొందించవచ్చని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలలో జాతీయ మిషన్ ఫర్ ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సాగులో సహజ సిద్ధమైన సేంద్రియ ఎరువులు, సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధించవచ్చని, తద్వారా ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించి అధిక దిగుబడి సాధించేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాల పాటు ప్రకృతి వ్యవసాయ సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, ప్రకృతి వ్యవసాయ రైతు కొట్టే రవీందర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని 15 రైతువేదికలలో 1 వేయి 875 మందితో వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పథకం పురోగతి దిశగా జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆత్మ చైర్మన్ సింగతి మురళీ, కార్పొరేటర్లు రాజన్న, బియ్యాల త్రివేణి, కమల, లగిశెట్టి రాజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరి సోదరీమణులకు బట్టల పంపిణీ పి ఎ సి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి
మార్చి 18



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కాజా నగర్ ఈద్గా మరియు ఎన్టీఆర్ నగర్ మసీదు ల వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దటైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరగాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి
మార్చ్ 18



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం మంగళవారం నాడు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ ,ఎలక్ట్రికల్ శాంతిభద్రతలు అధికారులు పరస్పరం కోఆర్డినేషన్ చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని .రాబోయే భక్తులకు మంచినీరు సౌకర్యం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే శాంతిభద్రతల విషయంలో అనుక్షణం కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. భక్తులు కూడా అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన మార్గంలో వెళ్లాలని కోరారు.. దీనికి అనుగుణంగానే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు నిర్మించాలని.. అన్నదానం దగ్గర ఎటువంటి ఇబ్బంది జరగకుండా స్టాల్స్ ఎక్కువ ఏర్పాట్లు చేయాలని సమీక్షలో ఆలయ అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ,వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ ,శాంతిభద్రతలు,ట్రాఫిక్, మొదలగు అన్ని విభాగాల అధికారులు.. మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ ,మాధవరం రోజా దేవి రంగారావు ,మాజీ చైర్మన్ తులసిరావు, సూర్యారావు, ఆనందరావు అశోక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో సర్పంచ్, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.





**•రంజాన్ సందర్భంగా నిరుపేద కుటుంబానికి సహాయం**

**•వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో ప్రజా ప్రతినిధుల సందేశం.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు 7వ వార్డులో నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వార్డు సభ్యులు మాదాడి రాజేష్, కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, మంగతాయారు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్ గణేష్ రెడ్డి, గద్దల ఆదిలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్ అలీ, బొజ్జా త్రిమూర్తులు, గ్రామపంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

**రంజాన్ సందర్భంగా మానవతా సేవ,**

ఇదే గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డులో నివసిస్తున్న ఎస్కే షాబానా కుటుంబానికి రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 25 కేజీల బియ్యం మరియు రూ.1000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్ గణేష్ రెడ్డి, గద్దల ఆదిలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, మైనార్టీ నాయకుడు ఎండి యాకూబ్ అలీ పాల్గొన్నారు. ఈ సహాయం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. యూత్ పార్లమెంట్‌లో యువతకు మార్గదర్శనంమణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -- 2026" కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీలో పాల్గొన్న యువతను ఉద్దేశించి సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రసంగించి, దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు, సిబ్బంది, జిల్లా ఎన్సిసి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, యువత ప్రోత్సాహ కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంలో ప్రజలు అభిప్రాయపడ్డారు.

## ప్రజా పాలన హెల్త్ మిషన్‌లో భాగంగా గొందిగూడెంలో కంటి--దంత వైద్య శిబిరం

**•విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ**

**•కంటి సమస్యలు గుర్తించిన వైద్య బృందం**

**•అవసరమైన వారికి చికిత్సకు సూచనలు**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఏహెచ్ఎస్ గొందిగూడెం పాఠశాలలో కంటి మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చెందిన వైద్యులు విద్యార్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సునీల్ మజినేకర్ సాధారణ మరియు దంత వైద్య సేవలు అందించగా, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 347 మంది విద్యార్థులను పరీక్షించగా,6 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు1 విద్యార్థికి మెల్లకన్ను సమస్య ఉండటంతో శస్త్రచికిత్స అవసరమని సూచించారు14 మంది విద్యార్థులు కండ్ల కలకతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు2 మంది విద్యార్థులకు దంత సమస్యలు ఉన్నట్లు గుర్తించారువైద్యులు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన చికిత్సలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ సాయి, ఏహెచ్ఎస్ హెడ్మాస్టర్ ఎల్. రామారావు, ఏపీఎస్ హెడ్మాస్టర్ టి. నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు ఎస్. శిరీష, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటి అభివృద్ధి సాధ్యం

జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



అమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్. పత్య నాయక్ చెప్పడం జరిగింది. అమనగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మున్సిపల్ అధ్యక్షులు మానయ్య. మరియు నాయకులతో కలిసి ఆమనగల్ మున్సిపాలిటీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .ఆధ్వర్యంలో స్థానిక ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి. సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చైర్మన్ పత్య నాయక్ చెప్పడం జరిగింది టీయూ ఎఫ్ ఐ డి సి నిధుల 25 కోట్ల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు పార్కులు ఓపెన్ జిమ్ము మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు,శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్ట్,కండే రంగయ్య వసుప్పుల శ్రీశైలం ,కాలే మల్లయ్య, కృష్ణ నాయక్, శివలింగం, ఒగ్గు మహేష్, రాగ్య నాయక్,మలేష్ నాయక్, కృష్ణ యాదవ్, ఎండి ఫరీద్, ,అలిమ్ ,వసుప్పుల శ్రీకాంత్,గుండ్రాతి కుమార్ గౌడ్, మహేష్,శ్రీనునాయక్, గుద్దేటి శివ, కాంగ్రెస్ పార్టీ తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల జిల్లాలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 17, 2026 :





మంచిర్యాల జిల్లాలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ కార్పొరేషన్ ఏ.ఈ. లతో పారిశుధ్యం, పన్నుల వసూలు, ఇందిరమ్మ ఇండ్లు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ఉపాధి హామీ కూలీల మొబిలైజేషన్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు రోజువారీగా పర్యవేక్షించాలని, ప్రతి గ్రామపంచాయతీలో అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగు కాలువలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణతో 100 శాతం పారిశుధ్యం నిర్వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నర్సరీలు సక్రమంగా నిర్వహించాలని, ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని గ్రామాలలో మంజూరు కాబడిన ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కార్మికులను ఎక్కువగా మొబిలైజ్ చేయాలని, ప్రతి గ్రామంలో రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లీకేజీ ఉన్నట్లయితే వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని, గ్రామాలలో సందర్శించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ సరిగా లేనట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 23వ తేదీ నుంచి ఒక ప్రత్యేక అధికారి, తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పంచాయతీల నిర్వహణ సరిగ్గా లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాణిగంజ్ టి జి ఎస్ ఆర్ టి సి డిపోలో ఘనంగా 'జ్ఞానపూలమాల' కార్యక్రమం

**•డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారికి నివాళులు**

సికింద్రాబాద్ జనసముద్రం న్యూస్ మార్చ్ 18



భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత శిల్పి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారి ఆశయాలను స్మరిస్తూ, టీజీఎస్ ఆర్టీసీ రాణిగంజ్ డిపోలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 'జ్ఞాన పూలమాల' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా డిపో ప్రాంగణంలోని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. దేశంలోని కార్మిక వర్గాల తలరాతను మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన కల్పించిన చట్టాలను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.?కార్యక్రమ నిర్వహణ ప్రతి మంగళవారం ఈ 'జ్ఞాన పూలమాల' కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది.ఈ వారం కార్యక్రమంలో వై. కృష్ణ (డ్రైవర్), డి. రామచంద్ర, ఎం.కె. రెడ్డి, కె. రమేష్, జీవన్ శ్రామిక్, కె. రవీందర్ మేకల, రాజేందర్, సుద్దాల సురేష్, ఎం. గోపి తదితరులు పాల్గొని పూలమాలలు సమర్పించారు.కార్మికుల ఐక్యత బహుజన కార్మికులందరూ ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తూ, అందరినీ భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం."మా తలరాతలు మార్చిన మహనీయుడికి ఈ నివాళి" అని కార్మికులు నినదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డిపో కార్మికులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొని 'జై భీమ్' నినాదాలతో డిపోను మారుమోగించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 17, 2026: రాష్ట్ర





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి నర్సరీ, పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. గ్రామంలోని మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేసి మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించి ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఆర్.ఐ., పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి,

**•మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 17, 2026:



ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గూడూరి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం త్వరలో ప్రారంభం కాబోతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ పార్టీ తరఫున బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా 2002 ఓటర్ జాబితాకు 2025 ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసి ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మరణించిన, షిఫ్ట్ అయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించడంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించడం ద్వారా సహకరించాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లుగా నియమించబడిన వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డబల్ ఓటు ఎవరికైనా ఉన్నట్లయితే వారు స్వచ్ఛందంగా తమ ఒక ఓటును తొలగించుకోవాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జానపద కళతో సమాజ సేవ... రమేష్ కు నేషనల్ గౌరవం.

**•కోలాట కళకు, సామాజిక సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు..**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ కోలాట మాస్టర్, సారపాక ఐటీసీ పేపర్ మిల్ ఉద్యోగి తోకల రమేష్ జాతీయ స్థాయి "సేవారత్న అవార్డు" అందుకుని జిల్లకు గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం తిరుపతిలోని జి.ఎస్.కె.ఆర్. భవన్‌లో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందజేయబడింది.

**"కాన్షీరామ్ జయంతి సందర్భంగా జాతీయ సదస్సు"**

బహుజన జాతీయవాది మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఈ జాతీయ స్థాయి సాహిత్య సదస్సు, అవార్డుల ప్రధానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దక్షిణ భారత రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

**"దశాబ్ద కాలంగా కళా సేవ -- సమాజానికి అంకితం"**

గత పది సంవత్సరాలుగా తోకల రమేష్ ప్రాచీన జానపద కోలాట కళను ప్రోత్సహిస్తూ అనేక ప్రదర్శనలు ఇస్తూ వస్తున్నారు. మహిళా సాధికారిత కోసం ఉచిత కోలాట శిక్షణా తరగతులు నిర్వహించడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, యువతలో గంజాయి, డ్రగ్స్ వ్యసనాల నివారణపై సదస్సులు నిర్వహించడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**మహిళలు, యువత కోసం. - ప్రత్యేక కార్యక్రమాలు**

మహిళలు, బాలికలకు భరోసా కల్పించే కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలు, సమాజ హితం కోసం రచనలు చేయడం వంటి రంగాలలో రమేష్ విశేష కృషి చేశారు. ఈ సేవలే ఆయనకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చాయి.

**'ప్రముఖుల సమక్షంలో ఘన సత్కారం'**

ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులతో పాటు డా. దరువు ఎల్లన్న, విష్ణు, కనుకుట్ల విజయ కుమార్, మామిడిపల్లి బాపన్న, ఎన్.డి. వెంకమ్మ, కళారాణి, పి.వి. రాజేషన్, పి.ఎన్. వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**"గ్రామంలో ఆనంద వాతావరణం'**

తోకల రమేష్‌కు జాతీయ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఐటీసీ సారపాక పరిశ్రమ గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు గోనె రామారావు, వివిధ సంఘాల నాయకులు, తోటి ఉద్యోగులు ఆయనను అభినందించారు. జానపద కళతో సమాజానికి సేవ చేసిన కళాకారుడికి జాతీయ గుర్తింపు దక్కడం విశేషం.

# ఇండ్ల మధ్యలో టవర్ వెయ్యద్దని 7వ రోజుకు చేరిన దీక్ష

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 17



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలో జననివాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ వేయవద్దని 7రోజులుగా దీక్ష చేస్తున్న అల్మాస్పూర్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఏడు రోజులైనా కలెక్టర్ గాని అధికారులు గాని ఎవరు స్పందించకపోవడమే కాకుండా టవర్ నిర్మిస్తే గ్రామ ప్రజలకు దగ్గర్లో ఉన్న స్కూల్ పిల్లలకు చాలా ఇబ్బందికరమే కాకుండా రోగాల బారిన పడతారని ఏడు రోజులుగా దీక్ష చేస్తున్న పట్టించుకోని అధికారులు అంతేకాకుండా మేము వేసుకున్న టెంట్లు కూడా తొలగించారని గ్రామపంచాయతీ ఎయిర్టెల్ టవర్ కు పర్మిషన్ ఇవ్వద్దని కార్యదర్శికి గ్రామ ప్రజలు రాతపూర్వకంగా రాసి ఇవ్వగా ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని చెప్పారు గ్రామ ప్రజలు ఇచ్చిన పిటిషన్ తీసుకున్నారు కానీ మాకు గ్రామపంచాయతీ కార్యదర్శి రిటన్ కాపీ ఇవ్వలేదని గ్రామపంచాయతీలో ఏం జరుగుతుంది అని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎయిర్టెల్ టవర్ వేయకుండా గ్రామ ప్రజలను దగ్గరలో ఉన్న స్కూలు పిల్లలను అందరిని కాపాడాలని అధికారులను కోరుచున్నారు

# అశ్వాపురం మండలంలోని రామ్ నగర్ ఇసుక ర్యాంపు పై తహసిల్దార్ కు ఫిర్యాదు

**•మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు చెట్టి సురేష్**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



సీతారామ ప్రాజెక్ట్ ముంపు ఏరియాలో డిసిల్టేషన్ రాంనగర్ మరియు బట్టిలగుంపు గిరిజన సొసైటీ రైజింగ్ కాంట్రాక్టర్ ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశంలో కాకుండా తమకు నచ్చిన ఏరియాలో ఇసుకను డంపింగ్ చేస్తున్న దాని గురించి మరియు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రెండు మీటర్ల లోపల ఇసుక తీయాల్సి ఉండగా మూడు నుంచి 8 మీటర్ల లోతులో ఇసుకను తోడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నటువంటి విషయం పై మరియు ఇసుకను కట్టలు కట్టలుగా పేర్చడం వలన మిషన్ భగీరథ నీటికి ఆటంకం కలుగుతుందని ఇట్టి విషయాలపై దర్యాప్తు జరిపి అక్రమంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నటువంటి అశ్వాపురం మండలంలోని రాంనగర్ మరియు భట్టిలగుంపు ఇసుక ర్యాంపు నడిపిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ కు పిర్యాదు చేసిన పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్.

## గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు...

# సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష

**•రెండు రోజుల్లో మార్పు లేకపోతే గుర్తింపు రద్దు -- ఏకలవ్య పాఠశాల ఏజెన్సీకి కలెక్టర్ హెచ్చరిక**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక మరియు పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. గుండాల మండలం ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిర్లక్ష్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకుపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం" అని కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వచ్చే కేసులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలిస్తున్న ఆసుపత్రులపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల గది, ఇంజెక్షన్ రూమ్, స్టోర్ రూమ్, రక్త పరీక్షల గది తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సమగ్రంగా తనిఖీ చేశారు. డెంగ్యూ పరీక్ష కిట్ల లభ్యతపై విచారించి, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు. గుండాల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా నిర్దిష్ట గడువులో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడాన్ని గమనించి, ఇప్పటికే మంజూరైన కొత్త ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటకు మినరల్ వాటర్ వినియోగించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలపై వివరాలు తెలుసుకుని, హిందీ పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. డైనింగ్ హాల్ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి త్వరలోనే అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు పశువులపై ఆధారపడి జీవిస్తున్నందున, పశువులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, టీకాలు సమయానికి వేయించడం, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక సేవలను బలోపేతం చేసి పశుపాలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటిస్తూ పశువుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి, పట్టాభిషేకం ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్.

జనసముద్రం న్యూస్ మార్చి 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం .





మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన జిల్లా ఎస్పి రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటిడిఎ పి.ఓ రాహుల్, శిక్షణా కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావుతో కలిసి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలు జిల్లా ప్రతిష్టకు భంగం కలగకుండా విఐపి లకు, పర్యాటకులకు మరియు భక్తులకు ప్రతిబింబంగా నిలిచే విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రధాన రహదారులు, ఆలయ మార్గాల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రతను కచ్చితంగా పాటించాలని, భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా మార్గాలను సజావుగా ఉంచాలని తెలిపారు. భక్తులకు తగినంత తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఆహార భద్రత అధికారులు హోటళ్ళు, అన్నదాన కేంద్రాలలో నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఏరియా ఆసుపత్రిలో 30 పడకలను సిద్ధంగా ఉంచాలని, దర్శన లైన్ల వద్ద ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం అదనపు అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన రక్త నిల్వలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ఆర్‌టీసీ అధికారులు భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు అవసరమైన జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, ఫైర్ శాఖ అధికారులు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఐటీసీ సంస్థ చేపడుతున్న బ్రిడ్జ్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అలాగే అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి ఉత్సవాల నాటికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తలంబ్రాలు తీసుకునే సమయంలో భక్తుల రద్దీని నియంత్రించాలని, సెక్టార్ వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. ఆలయ సిబ్బంది వివరాలను ముందుగానే నమోదు చేసి భద్రతా పరంగా వినియోగించాలని అన్నారు .పంచాయతీ అధికారులు అనుమతులు లేని ఫ్లెక్సీలు తొలగించి ఆధ్యాత్మిక వాతావరణానికి అనుగుణంగా మాత్రమే ప్రచార సామగ్రి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలు దృష్ట్యా మద్యం దుకాణాలను మూసివేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే వారికి డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వైద్య శాఖ అదనపు వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ద్వారా శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎస్పి తెలిపారు . అనంతరం మిథిలాస్ స్టేడియంలో శ్రీరామనవమి ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను మరియు మాడవీధులను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.





**గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి. బిజెపి మండల అధ్యక్షుడు టి. యాదీష్.**

మహేశ్వరం, మార్చి 17, జనసముద్రం న్యూస్ :

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు టి.యాదీష్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి నాయకులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ నరేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదిష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. రైతు భరోసా సరైన సమయానికి అందకపోవడంతో రైతులు తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. వృద్ధాప్య, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన వారికి అందే విధంగా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందె విధంగా చూడాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో ఇచ్చిన సమస్యలు ఇంతవరకు నేరవేర్చలేదని తెలిపారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఐలయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దేశ్యానాయక్, మనంపల్లి శ్రావణ్, ఉపేందర్ మోర్చా అధ్యక్షులు పాండు, మాధవ్, రఘువీర్, భరత్, దేవేందర్, శివ, సాయినాథ్, ప్రకాష్, యాదయ్య, కన్నయ్య పాల్గొన్నారు.

# పనులను వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 17, 2026 :

అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి డి.వేణుగోపాల్ మంగళవారం సుజాతనగర్‌లోని ఎంఎస్ సూర్య గ్యాస్ ఏజెన్సీ గోదాం, కార్యాలయంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్, పంపిణీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే పారదర్శకంగా అందజేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఆలస్యం, అక్రమాలు, ఫిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత విభాగాల అధికారులు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా
## శరవేగంగా సాగుతున్న షూటింగ్

ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఆసక్తికరంగా విశ్వనాథ్ అండ్ సన్స్ టీజర్




నువ్వు ఒక్క చిటికేస్తే నీ వయసు అబ్బాయిలు చాలా మంది ఇలా వచ్చి పడిపోతారని సూర్య చెప్పడం.. కావాలంటే ఇంకో నాలుగు చిటికెలేస్తా. నువ్వు పడు చాలు' అంటూ మమిత క్యూట్‌గా బదులివ్వడం విశ్వనాథ్ అండ్ సన్స్' మూవీ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు ఇదే ట్రెండ్ అవుతోంది. మనం గొప్ప అనుకున్న ప్రతిసారీ మనకన్నా గొప్పోడు ఒకడుంటాడని దేవుడు గుర్తు చేస్తాడు అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి రానున్న తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. మమితా బైజు కథానాయిక. ఈ చిత్రం జులైలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. 'సంజయ్ విశ్వనాథ్ గతంలో ఎన్నో పిస్టల్ కాంపిటేషన్స్‌లో గెలిచారు. కానీ, ఇప్పుడు వేరు. కంటి చూపుకి 20ల్లో ఉన్న ఫిట్‌నెస్ 40 దాటాక ఉండదు' అనే డైలాగ్‌తో సూర్య పాత్రను పరిచయం చేస్తూ టీజర్ సాగిన తీరు ఆద్యంతం అలరించింది. దీంట్లో మ్యాడీగా మమితా బైజు చేసిన సందడి ఆకట్టుకుంది. ఆమె వయసులో తనకంటే 20ఏళ్లు పెద్దవాడైన హీరోపై మనసు పారేసుకోవడం.. ఈ ఇద్దరి మధ్య సాగే విభిన్నమైన ప్రేమకథ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు ఈ ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. ఆఖర్లో '

## విజయ్-త్రిషపై రూమర్స్..
## అదో పైశాచిక ఆనందం అంటూ ఖుష్బూ ఆగ్రహం





విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. "ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి" అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. "ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి ఇక్కడ (చెన్నై) కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను" అని ఖుష్బూ అన్నారు.

ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. "ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?" అని పేర్కొన్నారు. ఈ కాంట్రవర్సీ విజయ్ పొలిటికల్ కెరీర్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. "ఎవరికి? ఎందుకు ఓటు వేయాలో ప్రజలకు బాగా తెలుసు. అయినా వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు" అని అన్నారు.




## విడుదలకు ముందే దురంధర్ కలెక్షన్లు

ప్రీరిలీజ్ కోసం 130 కోట్లు రాబట్టినట్లు ప్రచారం బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది. ప్రివ్యూల ద్వారా రూ.40.54 కోట్లు, మొదటిరోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.29 కోట్లు వచ్చాయని సినీ వర్గాలు వెల్లడించాయి. వీటితో పాటు ఓవర్సీస్‌లో సుమారు రూ.60 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని సమాచారం. దీంతో మొత్తంగా ఈ సినిమా విడుదలకు రెండు రోజుల ముందే రూ.130 కోట్లు తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా 15,000 థియేటర్‌లలో ఈ సినిమాను ప్రదర్శించ నున్నారు. ఇప్పటివరకూ 4.7లక్షల టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఇది విడుదలవుతోంది. దాదాపు 3 గంటల 55 నిమిషాల నిడివి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నిడివి, సెన్సార్‌పై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా
## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్

ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు.

ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్నీ ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.



# కొన్నిసార్లు 24 గంటలూ పనిచేశాను

"ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా 'గబ్బర్ సింగ్'లాగే అందర్నీ అలరించేలా ఉంటుంది" అంది నటి రాశీ ఖన్నా. పవన్ కల్యాణ్‌తో కలిసి పని చేయాలన్న తన కల ఈ చిత్రంతో నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసింది. పవన్ కల్యాణ్ టైటిల్ పాత్రలో నటించిన ఈ సినిమాని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. దీంట్లో శ్రీలీలతో పాటు రాశి కూడా ఓ కథానాయికగా నటించింది. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది రాశి ఖన్నా."నా సినీ ప్రయాణంలో తొలిసారి కథ వినకుండానే ఓకే చెప్పిన సినిమా ఇది. పవన్ కల్యాణ్ చిత్రం అనగానే మరో ఆలోచన లేకుండా ఎంతో ఉత్సాహంగా వెంటనే చేస్తానని చెప్పా. ఎందుకంటే నేను నా తొలి చిత్రం చేస్తున్నప్పటి నుంచే ఆయన స్టార్‌డమ్, పవనిజం గురించి విన్నా. అప్పుడే ఆయనతో కలిసి ఒక్క సినిమా అయినా చేయాలని అనుకున్నా. ఇది 'ఉస్తాద్..'తో నెరవేరింది. నేను ఈ చిత్రం ఒప్పుకున్నప్పుడే 'పవన్ షెడ్యూల్స్ ఎలా ఉంటాయో చెప్పలేమ'ని దర్శకుడు హరీశ్ నాకు ముందే చెప్పారు. దానికి తగ్గట్లుగానే నా డేట్స్ సర్దుబాటు చేసుకుంటానని చెప్పా. ఈ చిత్రం కోసం కొన్నిసార్లు పగలు రాత్రి తేడా లేకుండా 24గంటల షిఫ్టులు కూడా పని చేశాను. అదొక మర్చిపోలేని అనుభవం"."ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. అందర్నీ అలరించేలా ఉంటుంది. ఈ సినిమాతో వింటేజ్ పవన్ కల్యాణ్‌ని చూస్తారు. నేనిందులో శ్లోక అనే మోడ్రన్ అమ్మాయిగా కనిపిస్తా. ఈ కథలో నా పాత్రతో పాటు ప్రతి పాత్రకీ మంచి ప్రాధాన్యత ఉంటుంది. నాకిందులో ఓ మంచి మాస్ పాట కూడా ఉంది".

# కంబదూరులో 29న ఉచిత మెగా వైద్యశిబిరం.



కుందుర్పి,మార్చి, 17, జనసముద్రం న్యూస్ :

నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన కంబదూరులో స్థానిక ఎంపీపీ యస్, పాఠశాలలో ఈనెల మార్చి29న వివేకానంద మిషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరంను ఉదయం 8గం,ల నుంచి సాయంత్రం 5గంటల సమయం వరకు ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన నిర్వహిస్తున్నట్టు లాయర్,బి,కె, మల్లారెడ్డి, మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఈ ఉచిత మెగా వైద్యశిబిరంలో ఎముకలు మరియు కీళ్ల నొప్పులకు ఉఛిత మందులు ఇవ్వబడును అని వివరించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండల పరిధిలోని బసాపురం గ్రామ వాసులైన తమ తల్లిదండ్రులు స్వర్గస్తులైన విశ్రాంతి పొందిన విఆర్ఓ ప్రమిళ రామలింగారెడ్డిల జ్ఞాపకార్థం కోసం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా వైద్యశిబిరంను కంబదూరు మండలంలోని ఎముకలు మరియు కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ ప్రత్యేక వైద్య శిబిరం కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దాతృత్వ గుణాన్ని అందరూ అలవర్చుకోవాలి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 17

దాతృత్వం గుణాన్ని అందరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక 9వ వార్డు నందు పీపుల్ ఇన్ నీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి అవసరాల తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న నూతన బోర్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావాలని కోరారు. అంత్యోదయ వర్గాల అభ్యున్నతిలో సామాజీక సేవ సంస్థల విశేష పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంధం మల్లయ్య ను పరామర్శించిన టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి





జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి17;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలిసి, మంగళవారం మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి యర్రబాలెం లోని గంధం మల్లయ్య నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ పరామర్శ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, గోనుగుంట్ల మల్లయ్య పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రణయ్ కుటుంబానికి న్యాయం చేయాలి:

## అన్నవరపు ఎలిజిబెత్ రాణి





గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్,మార్చి 17:

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీటెక్ విద్యార్థి పలగాని ప్రణయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన పలగాని శివాజీ పెద్ద కుమారుడు ప్రణయ్ (బీటెక్ ఫైనల్ ఇయర్), తన తమ్ముడిని బైక్‌పై ట్యూషన్‌కు తీసుకువెళు ుండగా పెదవుటపల్లి శ్రీనివాస్ హ్యాచరీస్ సమీపంలో ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ పోలీసులు అత్యుత్సాహంతో బైక్ హ్యాండిల్ పట్టుకోవడంతోనే ఈ ప్రమాదం జరిగి ప్రణయ్ ప్రాణాలు కోల్పోయాడని, తమ్ముడి కాలు విరిగి ఆస్పత్రి పాలయ్యాడని ఎలిజబెత్ రాణి పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. కోటి రూపాయల పరిహారం చెల్లించాలి. గాయపడిన ప్రణయ్ తమ్ముడికి భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమ్ముడి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలి.

పోలీసుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సింది పోయి, తప్పు విద్యార్థిదేనంటూ పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటనలు చేయడం సరైన పద్ధతి కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పోలీసుల వైఖరి వల్లే ప్రాణం పోయిందని స్పష్టమవుతోందని, ఈ ఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జక్కంపూడి కుటుంబంపై విమర్శలు సరికాదు : వైసీపీ నాయకులు



తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 17/జనసముద్రం న్యూస్ :

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఇనుగంటివారిపేటలో సర్పంచ్ సత్యం శ్రీరామచంద్రమూర్తి (రాంపండు) ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ సభ్య సమాజం గర్వించేలా కాకుండా, అసభ్య పదజాలంతో మాట్లాడటం దురదృష్టకరమని రాంపండు విమర్శించారు. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జక్కంపూడి రాజా ఒక మంత్రి తనయుడని, విద్యావంతుల కుటుంబం నుండి వచ్చారని గుర్తు చేస్తూ వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఎమ్మెల్యే స్థాయికి తగదని పేర్కొన్నారు. గాలివాటంలో గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని, కాపు కార్పొరేషన్ లోన్లు ఇప్పించడంలో కూడా విఫలమయ్యారని వైసీపీ నాయకులు ఆరోపించారు. జక్కంపూడి కుటుంబంపై విమర్శలు ఆపకుంటే రాజానగరం నియోజకవర్గవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు తగిన బుద్ధి చెబుతాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్, కవల కృష్ణమూర్తి, కోనే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి: జాయింట్ కలెక్టర్ సంజనా సింహ

## జిల్లా కలెక్టరేట్‌లో ‘ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం’





జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 17

వినియోగదారులుతమహక్కులను కాపాడుకోవడంతో పాటు, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు, వినియోగదారుల హక్కుల సంఘం ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తే, వారు తమ తల్లిదండ్రులకు మరియు సమాజానికి మెరుగ్గా వివరించగలరని ఆమె ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆన్‌లైన్ కొనుగోళ్లు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, సైబర్‌మోసాలబారిన పడకుండా వినియోగదారులకు మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నాణ్యత లోపించినప్పుడు లేదా అన్యాయం జరిగినప్పుడు సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం, ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

జిల్లాసరఫరాఅధికారి ఎం.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. గ్యాస్ వినియోగదారులు సిలిండర్ బుక్ చేసుకున్నప్పుడు అది సకాలంలో అందుతోందా, సరైన తూకంతో వస్తోందా, లేదా అన్నది గమనించాలని కోరారు.

సమావేశంలో భాగంగా ఆహార భద్రత, తూనికలు-కొలతల శాఖ అధికారులు విద్యార్థులకు నాణ్యత ప్రమాణాల యంత్రాలను ప్రదర్శించారు. ఆహార పదార్థాల్లో నాణ్యతను ఎలా గుర్తించాలో విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులపై రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు.

## విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే క్షమించను..!

- 240 మంది విద్యార్థులకు ఇద్దరే టీచర్లా..?
- ఆల్పాహారం నాణ్యత పెంచకుంటే చర్యలు తప్పవు..!
- మౌళిక సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి..!
- కస్తూర్బగాంధీ పాఠశాలలో ఎమ్మెల్యే జూలకంటి ఆకస్మిక తనిఖీ..!





జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 17

విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే క్షమించను అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ముందుగా పాఠశాల పరిశరాలను పరిశీలించారు. వంటశాల వాతావరణం, మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి మరి పరిక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ రూమ్ లో రికార్డులను తనిఖీ చేశారు.

**240 మంది విద్యార్థులకు ఇద్దరే టీచర్లా..?**

పాఠశాల మొత్తం 260 మంది విద్యార్థులకు గానూ 240 మంది విద్యార్థులు హాజరుకాగా.., ఇద్దరు టీచర్లు మాత్రమే పాఠశాల అందుబాటులో ఉండటం, మిగతా టీచర్లు గైహజరు అవ్వడంపై ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల డ్యూటీ రికార్డును పరిశీలించి, ఒకే రోజు ఇంతమంది ఎందుకు శెలవులు పెట్టారని అక్కడ అందుబాటులో ఉన్న టీచర్లను ప్రశ్నించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న వేళా.., ఇలా శెలవులు పెట్టి, బాధ్యతరాహిత్యంగా వ్యవహరించడం ఏమిటని నిలదీశారు. టీచర్ల వరుస శెలవులపై జీసీడీవో రేవతికి కాల్ చేసి, పాఠశాలలో నెలకొన్న పరిస్థితిలపై ఫిర్యాదు చేశారు.

**ఆల్పాహారం నాణ్యత పెంచకుంటే చర్యలు తప్పవు..!**

పాఠశాల ఆకస్మిక తనిఖీలో భాగంగా విద్యార్థులతో ఎమ్మెల్యే జూలకంటి నిర్వహించిన ముఖాముఖిలో ఆల్పాహారం నాణ్యత విషయంపై విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దోస, ఉప్మా లాంటి ఆల్పాహారం రుచికరంగా ఉండటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏంటీ అని వార్డెన్ ను ప్రశ్నిస్తే.., తింటే తినండి లేకుంటే లేదు అని బెదిరించేలా మాట్లాడుతున్నారని వాపోయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మౌళిక సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి..!**

240 మంది విద్యార్థులకు రెండు బాత్ రూంలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే జూలకంటికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మిగతా బాత్ రూంల పరిస్థితి ఏంటీ అని అక్కడున్న టీచర్లను ప్రశ్నించారు. మిగతా బాత్ రూంలు రిపేర్లు ఉన్నాయని చెప్పగా.., వెంటనే మరమత్తులు చేయించాలని ఆదేశించారు. ఆర్ డబ్లూఎస్ ఎఈ కి కాల్ చేసి, రిపేరులో ఉన్న బాత్ రూమ్ లు మొత్తం వినియోగంలోకి రావాలని సూచించారు.

ఆహారం, వసతి, ఆహ్లాదకర వాతావరణం, క్రమశిక్షణ వంటి వాటిలో ఎటువంటి లోటు పాఠశాలలో లేకుండా చూసుకున్నప్పుడే నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

## “ రైతన్న మీకోసం - ఇంటింటికి “ కార్యక్రమానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు







ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మార్చి 17

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రైతులకు అవసరమైన చర్యలు చేపడుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.

మంగళవారం ఒంటిమిట్ట మండలం,గొల్లపల్లె గ్రామం,దర్జీ పల్లె నందు నందు పర్యటిస్తూ “అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ “ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతుల ఇండ్ల వద్దకే వెళ్లి చమర్తి జగన్ మోహన్ రాజు రైతులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతన్నలకు అన్నదాత సుఖీభవ నిధులు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

అంతేకాకుండా ప్రస్తుతం రైతులు చేపడుతున్న వ్యవసాయ పనులపై కూడా జగన్ మోహన్ రాజు ఆరా తీశారు.

అనంతరం పొలాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులతో చమర్తి మాట్లాడి స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య, బొబ్బిలి రాయుడు, ఎలక్ట్రికల్ స్పెషల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, పత్తి సుబ్బరాయుడు, పొట్టేటి రాజారెడ్డి, రోశయ్య, నరసింహులు, వ్యవసాయ శాఖ అధికారి మంజుల రాణి తో పాటు పలువురు ఒంటిమిట్టకు చెందిన పలువురు పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గిరిజన క్రీడాకారుల ప్రతిభ వెలికితీతకు శ్యాప్ ప్రత్యేక కార్యక్రమం

- రంపచోడవరంలో ఘనంగా కొనసాగుతున్న ఏపీ టీడబ్ల్యూ టాలెంట్ హంట్
- స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 17,

పోలవరం జిల్లా రంపచోడవరంలో గిరిజన బాలల క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఏపీ టీడబ్ల్యూ టాలెంట్ హంట్ కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది, నిన్న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈరోజు కూడా ఉత్సాహంగా సాగుతూ క్రీడా వాతావరణాన్ని సృష్టిస్తోంది, శ్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గిరిజన పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉన్నత స్థాయి శిక్షణ అందించడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది, ఏపీ స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు నాయకత్వంలో రాష్ట్ర క్రీడా అధికారి రమణ, డిఎస్డీవోలు అజిత్, జగన్మోహన్, స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

రాష్ట్రవ్యాప్తంగా నిపుణ కోచ్‌లను తీసుకువచ్చి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేస్తున్నారు, మొత్తం 25 పాఠశాలల నుంచి 125 మంది బాలురు, 126 మంది బాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం విశేషం. ఆధునిక సదుపాయాలతో నిర్వహించిన ఈ పరీక్షల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని మెప్పించారు, కొన్ని క్రీడల్లో శారీరక పరిమితులు ఉన్నప్పటికీ, వారిలోని ప్రతిభను మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు.

ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే గిరిజన పిల్లలకు విస్తృత అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు, జూన్‌లో పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో మళ్లీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పిల్లల ప్రతిభను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ గిరిజన యువతకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు, ఇటీవల గిరిజన యువతి కుంజ రజిత అంతర్జాతీయ స్థాయిలో రాణించడం, బ్లైండ్ క్రికెటర్ కరుణకుమారి ప్రతిభ చాటుకోవడం గిరిజన పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తోంది, గిరిజన క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ టాలెంట్ హంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

శ్యాప్ చేపట్టిన ఈ కార్యక్రమానికి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సహాయం చేయడంలో అబినయ కర్ణుడు కుబేర్ యాదవ్..

-శాసనసభ్యులు స్ఫూర్తితో శివాలయానికి లక్ష రూపాయల అర్థిక వితరణ.
-యాటకల్లు గ్రామస్తులుకు నగదును అందజేసిన కుబేర.
-కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ,జి,కుబేర యాదవ్ .



**కుందుర్పి, మార్చి 17, జనసముద్రం న్యూస్ :-**
ఇతరులుకు కానీ, పవిత్ర మైన ఆలయాలుకు ఆర్థిక సహాయం చేయడంలో కుబేర యాదవ్ అబినవ కర్ణుడని యటకల్లు గ్రామస్థులు, యువకులు, అభివర్ణించారు. మంగళవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అభివృద్ధి, ఆధ్యాత్మికత సేవలకు చేరవేయడంలోను కళ్యాణ దుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు స్ఫూర్తి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన సేవ దృక్పథంను ఆదర్శంగా సూర్పిదాయకంగా తీసుకున్న కళ్యాణదుర్గం ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ,కుబేర యాదవ్, యాటకల్లు గ్రామంలోని శివాలయం నిర్మాణానికి రూ 1,00,000 లును వితరణ చేసి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. గ్రామ అభివృద్ధితోపాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్దేశంతో ఈ ఆర్థిక వితరణ చేసినట్లు కుబేర యాదవ్ పేర్కొన్నారు.
శివాలయం నిర్మాణం పూర్తి అయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి సామాజిక ఐక్యత పెంపుదించడానికి సాధ్యం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు కుబేర యాదవ్ కు మా గ్రామంలో ఒక మంచి కార్యక్రమం శివాలయం నిర్మించడానికి ముందుకు వచ్చి భారీ ఎత్తున ఆర్థిక సహాయం చేయడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు అమిలినేని, సురేంద్రబాబు మార్గదర్శకంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని వారు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆగ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల'పై శిక్షణ





**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 17/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం వార్డు మెంబర్లు మరియు ఎం.పి.టి.సిలకు 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల' పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.
మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 9 కీలక అంశాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణకు ఎం.పి.పి గుర్రాల జోత్స్న, ఎం.పి.టి.సిలు, వార్డుమెంబర్లతోపాటుపి.ఆర్మరియు జి.ఎస్.డబ్ల్యు.ఎస్ విభాగాల ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు. శిక్షకులుగా ఉండేశ్వరపురం పంచాయతీ కార్యదర్శి ఎం.డి. రజాక్, ములకల్లంక పంచాయతీ కార్యదర్శి జి. మమత వ్యవహరించి, గ్రామస్థాయిలో అభివృద్ధి లక్ష్యాల సాధనపై దిశానిర్దేశం చేశారు.

# ఉప్పరపేట గంగమ్మ తల్లి అలంకరణ ఉగాది జాతర



**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 17 (రిపోర్టర్ దట్టం .భాస్కర్)**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి కొర్లకుంట క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న ఉప్పరపేట గంగమ్మ తల్లి ఉగాది జాతరకు అంగరంగ వైభవంగా అలంకరణ ముస్తాబవుతున్న గంగమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు మరియు ప్రజలు అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్న గంగమ్మ జాతర ఉత్సవాలకు ఓబులవారిపల్లి మండలము నుండే గాక రైల్వేకోడూరు మండలం చిట్వేలు మండలం పెనగలూరు మండలం పుల్లంపేట మండలం రాజంపేట మండలం నందలూరు మండలం కోడూరు రేణిగుంట మండలం మధ్యన గ్రామాలు ప్రజలు జాతరకు ప్రతి సంవత్సరం వచ్చి గంగమ్మ తల్లిని దర్శించుకుని వారి మొక్కలను తీర్చుకోవడం ఆ ప్రాంతాల ప్రజల ఆనవాయితీ మూడు రోజులపాటు గంగమ్మ తల్లి జాతర ఉగాది ఉత్సవాలు లలో భాగంగా ఎన్నో రకాల కళా, నాట్య కళ డ్రామాలు వీనులకు విందైన డ్రామాలు పాటలు కచ్చేరీలు పిల్లలకు అనుకూలమైన రంకలరాట్నం ఎన్నో బొమ్మల రకాల బొమ్మల అంగళ్లు ఎన్నో రకాల అంగళ్లు అలాగే తినుబండారాలు ఎన్నో రకాల అంగళ్లు ఎన్నో రకాల పండ్లు అంగళ్లు తిను బండారాల అంగళ్లు విక్రయించే పుచ్చకాయలు దోసకాయలు లాంటి వ్యాపారులు ఈ జాతరలో మూడు రోజులుగా వ్యాపారాలు చేసుకుని వారి కుటుంబ జీవనానికి ఉపయోగపడే విధంగా గంగమ్మ తల్లి దీవెనతో కొర్లకుంట క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న ఉప్పరపేట పేట గంగమ్మ తల్లి దీవెనతో ఉగాది జాతర సందర్భంగా ఎన్నో కుటుంబాలు ఆనందాలు పొందే ఉగాది పండుగ మూడు రోజులు అన్నదాన కార్యక్రమాలు విరివిగా కొనసాగుతాయి ఉత్సవాలు ప్రజలు క్రిందటి సంవత్సరం కన్నా ఎక్కువ సంఖ్యలో గంగమ్మ తల్లి జాతర ఉగాది ఉత్సవాలలో పాల్గొనే అవకాశం ఉన్నదని ఆలయ కమిటీ ప్రత్యేకంగా తెలిపారు.

# శ్రీవారి ఉగాది ఉత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం.



**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 17 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 19వ తేదీన గురువారం జరగబోయే ఉగాది ఉత్సవానికి దేవస్థానం ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుని మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# నేడు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల,మార్చి 17:**
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా బుధవారం ఉదయం 10 గంటలకు వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
ఉదయం 10.30 నిమిషాలకు వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ నందు దివ్యాంగుల కోసం కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణమైన 'దివ్యాంగ శక్తి " పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని మాచర్ల శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# ముస్లిం సోదరులకు కొత్త దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి, టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, కారంపూడి,మార్చి17:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరు అంజయ్య, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, చప్పిడి రాము పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధర ఉపసంహరించాలి గ్యాస్ బ్లాక్ మార్కెట్ను అరికట్టాలి.:సిపిఎం నిరసన

**జనసముద్రం న్యూస్, విశాఖపట్నం,మార్చి18,**
అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్పై చేస్తున్న యుద్ధం కారణంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు భారీగా పెంచడాన్ని తక్షణమే ఉపసంహరించాలని సిపిఎం మద్దిలపాలెం జోన్ (విశాఖ ఈస్ట్) కమిటీ కార్యదర్శి వి. కృష్ణారావు డిమాండ్ చేసారు. దేశంలో గ్యాస్ సిలండర్ కొరత సృష్టించి వినియోగదారులకు గ్యాస్ అందకుండా బ్లాక్ మార్కెట్ ద్వారా దళారీలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.
పెంచిన గ్యాస్ ధరలు రద్దుచేయాలని, గ్యాస్ బ్లాక్ మార్కెట్ అరికట్టాలని, యుద్ధం ఆపాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ నిరసన ప్రదర్శన పిఠాపురం కాలనీలో ఉన్న జిల్లా ఆఫీస్ నుండి మద్దిలపాలెం బస్ స్టాప్ వరకు ప్రదర్శన, అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పి.మణి మాట్లాడుతూ దేశంలో గ్యాస్ కొరత లేదని మోడీ పార్లమెంట్లోనూ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రకటనలు చేస్తున్నారని వాస్తవంగా బుకింగ్ చేసిన గ్యాస్ రాక




చిరువ్యాపారస్తులు తమ వ్యాపారాలను మూసివేస్తున్న సంఘటనలు రోజూ సోషల్ మీడియా, మీడియాలో వస్తున్నాయన్నారు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయిల్ గూండాయిజం, యుద్ధం ఆపకపోతే అయిల్ దిగుమతికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందన్నారు. రష్యా నుండి చవకగా ఆయిల్ దిగుమతికి ఒప్పందాలున్నా ట్రంప్ ఆదేశాలివ్వడమేమిటని ప్రశ్నించారు. దీనిపై మోడీ ట్రంప్ స్నేహితుడా వ్యవహరించడం భారతదేశ విదేశాంగ విధానానికే ప్రమాదకరమన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్ను అదానీలాభాలుకోసంకాకుండారాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగించాలని డిమాండ్ చేసారు.
ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ గ్యాస్ దేశానికి 3 షిప్పు వచ్చాయని కేంద్ర చెపుతున్నా ఒక షిప్లో వచ్చే గ్యాస్ మూడు రోజులకు మాత్రమే మన భారతదేశానికి సరిపోతుందన్నది పాలకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. మరోవైపు మన విశాఖ స్టీల్ ప్లాంట్ కు గ్యాస్ నిలవలు వారంరోజులకు సరిపడ నిల్వలు మాత్రమే ఉన్నాయని దీనిపై మోడీ, చంద్రబాబునోరుమెదకపోవడందురదృష్టకరమన్నారు . తక్షణమే గ్యాస్ సిలండర్లు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మన దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలు అయ్యే పరిస్థితులున్నాయన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కమిటీ సభ్యులు వి.సరేంద్రకుమార్, పి.వెంకటరావు, ఎం.చంటి, కె.కుమారి, పి.శంకరరావు, చలపతి, మోహన్రావు, భూలోకరావు,సన్యాసమ్మ, ఎం. లక్ష్మి, ఎం.వి.త్రినాథ్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి రాములుకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్ , మార్చి 16:**
భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి అని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. సోమవారం పొట్టిశ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని గన్నవరం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి యార్లగడ్డ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించిన 58 అడుగుల పొట్టిశ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో ఇంతటి భారీ విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆ మహానుభావుడికి దక్కిన నిజమైన గౌరవమని అన్నారు. బాలగంగాధర్ తిలక్, గోపాలకృష్ణ గోఖలే వంటి జాతీయ నాయకులు మాతృభాషలో విద్యాబోధన ఆవశ్యకతను గుర్తించారని, అదే స్ఫూర్తితో ఆంధ్రరాష్ట్ర సాధన కోసం కృష్ణా జిల్లాకు చెందిన భోగరాజు పట్టాభి సీతారామయ్య,ముట్నూరికృష్ణారావు, నందమూరులో జన్మించిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వంటి ఎందరో మేధావులు కృషి చేశారని గుర్తు చేశారు. 1906లోనే మచిలీపట్నం వేదికగా భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండ్ను పట్టాభి సీతారామయ్య తెరపైకి తెచ్చారని గుర్తు చేశారు. ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రాణత్యాగం చేస్తే తప్ప లక్ష్యం సిద్ధించదని భావించిన పొట్టి శ్రీరాములు, 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన బలిదానంతో తెలుగు రాష్ట్రం ఏర్పడటానికి కారణమయ్యారని చెప్పారు. ఆయన త్యాగం కేవలం ఆంధ్ర రాష్ట్రానికే పరిమితం కాదని, నేడు దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి ఆయనే ఆద్యుడని కొనియాడారు. ఈ విగ్రహ ఏర్పాటుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలోని 'స్టాచూ ఆఫ్ లిబర్టీ' తరహాలో దీనికి స్టాచూ ఆఫ్ సాక్రిఫైస్ అని పేరు పెట్టిన మంత్రి లోకేష్ ను అభినందించారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తెలుగు జాతి మొత్తం ఆయనను గౌరవించుకున్నట్లవుతుందని సూచించారు. అనంతరం ప్రజా దర్బార్ లో ప్రజల నుండి వచ్చిన పిర్యాదుల పరిష్కారాలపై అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే యార్లగడ్డ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మొత్తం 7,900 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంతో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. ఇంకా మిగిలి ఉన్న 10 శాతం పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించబోమని, ప్రజలకు వేగంగా సేవలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యమని పునరుద్ధరించారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్బాబు, అన్ని శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్ ,మార్చి 16**
రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం గన్నవరం గౌడపేటలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో నేరుగా మాట్లాడారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నదాతల ఆర్థిక భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ పి.యమ్. కిసాన్' పథకం రైతులకు ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మూడు విడతలుగా ఒక్కో రైతు ఖాతాలో మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం జమ చేసిందని ఆయన వెల్లడించారు. ఈ నెల 13వ తేదీన మూడవ విడత కింద రూ. 6,000 గన్నవరం నియోజకవర్గం వేదిక గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేరుగా రైతుల ఖాతాల్లోకి చేశారని ఆయన గుర్తుచేశారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు, ఖర్చు తగ్గించే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేక



చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా భారీ రాయితీ పై అందిస్తున్నామని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, బోడపాటి రవి, పుట్టా సురేష్, కుందేటి చంద్రశేఖర్, మేడేపల్లి రమ, అన్నే హరికృష్ణ, ఏయంసి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు మద్దినేని




వెంకటేశ్వరరావు, రంగారావు, కొమ్మురాజు సుధీర్, జాస్తి మురళి, జొన్నలగడ్డ సుధాకర్, తంగిరాల శ్రీనివాసరావు, బుస్సే నాగ ప్రసాద్, కొసరాజు సాయి, రంగబాబు, రఫీ, కొమ్మారెడ్డి రాజేష్, తిరువీధి నరేష్, సొంగా సంతోష్, బండి భాస్కర్, అద్దేపల్లి సాంబశివనాగరాజు, కొల్లా ఆనంద్, నబిగాని కొండయ్య, మోదుగుమూడి వేణుగోపాల్, మొవ్వ వేణుగోపాల్, లంకా అజయ్, కొల్లూరు చంద్రకాంత్, అట్లూరి శ్రీనివాసరావు, నాగబాబు, జనసేన పార్టీ నాయకులు చిమటా రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు, బీజేపీ నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు మణిమాల వెంకట అప్పారావు, కాగితాల నాగరాజు, కోసూరు వెంకటేష్, కాటూరి విజయభాస్కర్, కంచర్ల సూర్యప్రకాష్ మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 17**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**
విద్యార్థులకు బలవర్ధకమైన, నాణ్యమైన ఆహారం అందించడమేకూటమిప్రభుత్వలక్ష్యమనిగోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.
ద్వారక తిరుమల మండలం పంగిడి గూడెంలో జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలనుఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ,విద్యాబోధన విధానాన్ని ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు .అనంతరంవిద్యార్థులతోకలిసికాసేపుముచ్చటించారు మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి కూర్చుని 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం'ను స్వయంగా రుచి చూసి. ఆహారం నాణ్యత, రుచి సంతృప్తికరంగా ఉండడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై ప్రత్యేకంగా ఆరా



తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.
భోజన నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని నిర్వాహకులకు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు ,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ



అధ్యక్షులు లంకా సత్యనారాయణ , మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , సొసైటీ చైర్మన్ లు మాసిరెడ్డి హరిబాబు , బొబ్బ రాము , ఎం ఈ ఓ వెంకటరావు ,పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలి

## లిమండల సమావేశంలో ఏంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 17**

సభ్యులు కోరిన సమస్యలను మండల స్థాయి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పలు సమస్యలపై సభ దృష్టికి తీసుకువచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలలో చాలా మంది రైతులకు నగదు జమ కావడం లేదని సభ్యులు తెలిపారు.

మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమన్నారు. హౌస్ హోల్డ్ మ్యాప్ ఆధారంగా అన్నదాత సుఖీభవ వేయడం చాలామందిరైతులకుతీవ్రఅన్యాయం జరుగుతుందని సభ్యులు సభ ఎదుట వాపోయారు.

చుక్కల భూముల సమస్యలు పరిష్కారం చేయక పోవడంతోచాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సభ్యులు వాపోయారు. భూములు రీ సర్వే చేస్తున్న గ్రామస్థాయిలో అది సక్రమంగా అమలు కావడం లేదని వాపోయారు.

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందాల్సిన కోడిగుడ్లు, చిక్కీలు వారానికి రెండు రోజులకు కూడా యిచ్చే పరిస్థితులు లేవని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వయసు 14 నుండి 15 లోపు గల ఆడపిల్లల కు ప్రభుత్వం ఉచితంగా హెచ్ బి వన్ వ్యాక్సిన్ ను అందిస్తుందని ప్రతి ఒక్కరూ కూడా తప్పకుండా ఆడపిల్లలు వ్యాక్సిన్ను వేయించుకోవాలని వైద్యులు సుమలత తెలిపారు. హెచ్.బి వ్యాక్సిన్ పై పాఠశాలల్లో అవగాహన కల్పించి ఆడపిల్లలకు తప్పక వ్యాక్సిన్ వేయించేలా చూడాలని సభ్యులు వైద్యులను కోరారు. ఐదు సంవత్సరాలగా మండల సమావేశ కార్యక్రమంలో తాము ఎన్నో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చామని,ఇప్పటివరకు ఐదేలల్లో ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. బూడిద గుంటపల్లెలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని అనేకమార్లు సభ ఎదుట కు తీసుకువచ్చిన తాహసిల్దార్ పట్టించుకోక పోవడం బాధాకరం అని సర్పంచ్ సంధ్యారాణి ఆవేదన చెందారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు చేయలేకపోవడం కూడా బాధాకరమనీ, ప్రజలు ఆగ్రహ కానికి గురికాకముందే అధికారులు చొరవచూపి మరమ్మత్తులు చేయించాలని కోరారు. చెంచర్ల పల్లెలో తాగునీటి సమస్య తీవ్రతరం అయ్యిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. చౌటుపల్లి ఎస్సీ కాలనీలో మోటార్ రిపేర్ చేయాలని కోరారు. లక్కిరెడ్డిపల్లి స్మశానంలో వేసిన బోర్లకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని సభ్యులు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె కడప, రాయచోటి ప్రొద్దుటూరు కు ఆర్టీసీ బస్సులు నడపాలని గతంలో పలుమార్లు సభ్యులు సూచించిన యిప్పటికి వరకు ఆర్టీసీ వారు పట్టించుకోవడం లేదన్నారు. ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగియనున్న సర్పంచులు ను సమావేశం అనంతరం ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,ఎంపీడీవో రెడ్డయ్య లు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దుశ్యాలు వాళ్ళతో సత్కరించి అభినందించ్చారు.

ఈ కార్యక్రమములో ఎంపిడివో రెడ్డెయ్య , డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, మండల ఉపాధ్యక్షులు సమరసింహ రెడ్డి, రౌతు నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి,కోదండశ్రీలత, రాములమ్మ, లక్ష్మినారాయణ, ఉదయగిరి యల్లమ్మ, సర్పంచ్ లు షేక్ భేగాం భి, వెంకటనారాయణ రెడ్డి,సిద్దక హరిత, అహల్య, మార్ల సంధ్యరాని, కళాడి సోనిరెడ్డి, రమణయ్య, తుమ్మల చంద్రమ్మ, గొర్ల ఓబులేస్వరమ్మా, గడ్డం కళ్యని, సుబ్బమ్మ,, కేశవయ్య, సి. రెడ్డెయ్య, ఎం. ఈ. ఓ చక్రీనాయక్, వ్యసాయధికారి రాజకుమారి, ట్రాన్సకో ఏ.ఈ. హరినాథ, వెలుగు ఏ. పి. ఎం. నిరంజన్, ప్రభాఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సుబ్బరాయుడు,శంకర్ నాయుడు, వలి, మహేంద్ర బాబు, ఓబులేసు ఐసిడిఎస్సి సిడిపిఓ జాహరాభి , ఈవోపీఆర్డి ఉషారాణి, వాటర్ షెడ్ ఏ. పి. ఓ. వెంకట్రామిరెడ్డి, తుమ్మల హరినాథ, పంచాయితీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# మండిపల్లి రామ లక్ష్మణుల జన్మదిన కార్యక్రమాన్నివిజయవంతంచేయండి

## - రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి:-యనమల మదన్ మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 17**

లక్కీరెడ్డిపల్లి స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు.మండిపల్లిరామలక్ష్మణులజన్మదిన కార్యక్రమం గురించి ..పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను లక్కిరెడ్డి పల్లెలో మీ అందరి సహకారంతో ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మీరందరూ సహకరించి పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ పార్టీ కార్యకర్తలు, గండిపల్లి అభిమానులు విరివిగా పాల్గొని రక్తం దానం చేయండి ప్రాణదాతలు కండి అని యనమల మదన్మోహన్ పిలుపునిచ్చాడు .. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన స్థలము, ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, మక్బుద్, అన్వర్,వట్టి కాళ్ల వెంకటరమణ, సహదేవ, కావలి కిరణ్, చింతకుంటపల్లి బాబు, గంగయ్య, రిజ్వాన్, రామచంద్ర,, ధర్మారెడ్డి,వేణు,ఆదిమూలం గంగయ్య, సతీష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించండి, ప్రాణాలు కాపాడుకోండి

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన భీమడోలు సర్కిల్ పోలీసు వి సిబ్బంది...







**భీమడోలు జనసముద్రం ప్రతినిధి మార్చి 17**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ వారి ఆదేశాల మేరకు ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ అధ్యక్షతన భీమడోలు సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి కృష్ణ వారి పర్యవేక్షణలో భీమడోలు మండలం సబ్ ఇన్ స్పెక్టర్ షేక్ మదీనా భాషా కలిసి జాతీయ రహదారి రోడ్ నెంబర్ 16 అంబర్ పేట గ్రామంలో వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

**ఈ సందర్భంగా పోలీసులు జరిమానా లు విధించకుండా,**

హెల్మెట్ లేని 100 మంది వాహనదారులతో అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేయించి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ భారం కాదు, నీ ప్రాణానికి రక్షణ కవచం. తలరాతను మార్చలేం కానీ, హెల్మెట్తో చావును తప్పించవచ్చు. మన కుటుంబాలలో మనకోసం ఎదురుచూసే ప్రాణాలు ఉన్నాయని వారి కోసం హెల్మెట్ ధరించి వారికి భరోసా ఇద్దాం.

**హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు..**

ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తలకు గాయాల వల్లే జరుగుతాయి. హెల్మెట్ మెదడుకు గాయం అయ్యే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

కంటి రక్షణ గాలి, ధూళి, పురుగులు కంట్లో పడకుండా కాపాడుతుంది.

ఎండ, వాన మరియు చలి నుండి తలకు రక్షణనిస్తుంది.ఏకాగ్రత బయటి శబ్దాలు తగ్గి డ్రైవింగ్ పై దృష్టి కేంద్రీకరించ వచ్చు.ట్రాఫిక్ జరిమానాల నుండి విముక్తి లభిస్తుంది.

హెల్మెట్ కొనేటప్పుడు తప్పని సరిగా ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ కొనడం వల్ల కొంతకాలం మన్నిక వస్తుంది.కేవలంపోలీసులనుండి తప్పించుకోవడానికి కాకుండా, మీ ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మీ ప్రాణం మీ కుటుంబానికి జీవనాధారం అని భీమడోలు సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి. కృష్ణ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నారై వాసవి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, పల్నాడు జిల్లా, మార్చి 17;** మాచర్ల లోని డాక్టర్ వి.ఎల్. దత్ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, వాసవి క్లబ్ ఆఫ్ చెన్నకేశవ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు కృత్రిమ పాదాల ఎంపిక శిబిరంకు విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి కెసిపి సిమెంట్స్ సహకారం అందించగా, ఎన్.ఆర్.ఐ.వి.ఏ ఫౌండేషన్ పూర్తి ఆర్థిక సహాయం అందించింది. ప్రమాదాలు, షుగర్ వంటి కారణాలతో కాళ్లు కోల్పోయిన దివ్యాంగులకు కృత్రిమ పాదాలు అందించేందుకు ఎంపిక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 డిసీజెస్ అండ్ ప్రివెన్షన్ ఛైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, రోటరీ డిస్ట్రిక్ట్ డైరెక్టర్ ఇక్కుర్తి శంకర్, వాసవి క్లబ్ రీజియన్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ అధ్యక్షులు చుండూరు సత్యనారాయణ, జోన్ ఛైర్మన్ భవనారీ సత్యనారాయణ రొటేరియన్ మాచర్ల మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు,ఎన్నారై పంతంగి లక్ష్మీనారాయణ సమక్షంలో ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం రంగారావు, సాంబశివరావు, నరేంద్ర, వారి సాంకేతిక బృందం సహాయంతో వివిధ జిల్లాల నుండి విచ్చేసినటువంటి 150 మందికి పైగా దివ్యాంగులను పరీక్షించి, అవసరమైన వారికి కృత్రిమ పాదాల కోసం కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ శిబిరం ద్వారా ఎంపికైన దివ్యాంగులు తమ జీవితాల్లో కొత్త దిశగా ముందుకు సాగి, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రెటరీ ఆలేటి కోటేశ్వరరావు, ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్ వలి, కెసిపి హెచ్.ఆర్ ఉదయ్ కుమార్, సీనియర్ రొటేరియన్ సభ్యులు మారేపల్లి లక్ష్మీనారాయణ, సిద్ధం రాజు, చెరుకూరి నరసింహారావు, పందిరి బాల గురవయ్య వివిధ క్లబ్ ప్రతినిధులు హాజరయ్యారు.

# క్షయ వ్యాధిగ్రస్తులను నిలువెయ్యకుండా ఆదరించండి



**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 17**

క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయకుండా ఆదరించాలని క్షయ వ్యాధి సూపర్వైజర్ హరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెలుగు పాఠశాలలో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు క్షయ క్రీములు గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతాయని వీటికి దూరంగా ఉండాలన్నారు .రెండు వారాలకు మించి దగ్గు, గళ్ళ, జ్వరము, బరువు తగ్గుట, ఆకలి తగ్గడం, ఉమ్మిలో రక్తం పడటం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా గల్ల పరీక్ష ,ఎక్స్రే ఆధునికమైన సీబీఎన్ ఏఏటి మరియు ఆర్టిపిసి తో పరీక్ష చేయించుకోవాలన్నారు .క్షయ వ్యాధి ఉన్నవారు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తునికి చికిత్స సమయంలో నెలకు ప్రభుత్వం రూ.500 పోషకాహారం కొరకు ఆర్థిక సాయం ప్రభుత్వ అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి , ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

# నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం



**లక్కిరెడ్డిపల్లి ,జనసముద్రం న్యూస్ ,మార్చ్ 17**

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం చేసుకోవాలని వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కడిపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయచోటికి వచ్చినప్పుడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్రంలోని దివ్యాంగుల అందరూ ఉచిత బస్సు ప్రయాణాన్ని సజ్జన చేసుకోవాలన్నారు. ఆర్టీసీ అధికారులకు దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ అందజేస్తారని ఈ పాస్టర్లను సదరం సర్టిఫికెట్ ద్వారా పొందవచ్చు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దివ్యాంగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం..!



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 17**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో దివ్యాంగుల ఉచిత బస్ ప్రయాణ వసతి కల్పించేలా కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జెండా ఊపి దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రారంభించి, వారితో కలిసి ప్రయాణం చేస్తారని శాసన సభ్యుల వారి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

# విద్యుత్ శాఖ డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం. డాక్టర్ పి విజయ్ కుమార్





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 17**


మాచర్లడివిజన్ ఆఫీస్ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పల్నాడు డా. పి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బి. వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. సింగయ్య పాల్గొన్నారు.

సమావేశంలో ముఖ్యంగా విద్యుత్ రెవెన్యూ కలెక్షన్లు మరియు ఇతర విభాగాలకు సంబంధించిన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా. పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది వినియోగదారులతో మమేకమై, వారికి డిపార్ట్మెంట్కు సంబంధించిన సేవలను ఎటువంటి జాప్యం లేకుండా అందించాలన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

ఈ సమావేశానికి డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# నేత్ర పర్వంగా శివయ్య గ్రామోత్సవం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చ్ 17 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామివారి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం నేత్రపర్వంగా మంగళవారం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువు దీర్చి విశేష పుష్పలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

క్షేత్ర పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.

# జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి గ్రామంలో

## రంజాన్ మాసం పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే చిర్రి





**జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

ములగలంపల్లి మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు.

మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు,ముస్లింసోదరులు హృదయపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, పరస్పర స్నేహభావాన్ని మరింత బలోపేతం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి ప్రతీక అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ సర్పంచ్ సరియం రాజు, సరియం ముత్యాలరావు, కొప్పుల శ్రీకాంత్,కోలా మధు,పాలోజి పండు,నారగాని నరేంద్ర,జిలుగుల శివ, సొంటి రామకృష్ణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ చాప రవి,టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సోమసుందరం, బాజీ, మరీదు పండు, ఆకి రెడ్డి ప్రసాద్,తమ్మన సాంబశివరావు, గూడెల్లి లక్ష్మీనారాయణ,ఊడా కొండయ్య, మిడత నాగరాజు, తదితర కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,మార్చి,18,2026

# అశ్వాపురంలో ఇసుక మాఫియా దౌర్జన్యం రెవెన్యూ, మైనింగ్ శాఖలు మౌనమా? మద్దతా?


- నిబంధనలు తుంగలో తొక్కిన కాంట్రాక్టర్లు కళ్ళు మూసుకుని చూస్తున్న అధికారులు
- మామూలు మత్తులో మునిగిన శాఖలు? ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.



అశ్వాపురం మండలంలోని అనుమతులు లేని చోట తవ్వకాలు చేపడుతున్న రాంనగర్ ఇసుక ర్యాంపు



మిషన్ భగీరథ పైప్ లైన్ కు అడ్డుగా తవ్వకాలు చేపడుతున్న రాంనగర్ బట్టిలో గుంపు ఇసుక ర్యాంపులు




**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం సీతారామ ప్రాజెక్ట్ ముంపు ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందా రోజు రోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. రాంనగర్, భట్టిలగుంపు ప్రాంతాల్లో గిరిజన సొసైటీ పేరుతో పని చేస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్లు నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి, తమఇష్టారీతిలోఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించిన పరిమితి మేరకు రెండు మీటర్ల లోతులో మాత్రమే ఇసుక తీయాల్సి ఉండగా, కాంట్రాక్టర్లు మాత్రం మూడు నుంచి ఎనిమిది మీటర్ల లోతులో భారీ యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతుండగా, పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతోంది. ఇక ఇసుకను భారీ గుట్టలుగా పేర్చడం వలన మిషన్ భగీరథ నీటి సరఫరాకు కూడా అంతరాయం కలుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అయినప్పటికీ, సంబంధిత రెవెన్యూ మరియు మైనింగ్ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

"మామూలు మత్తులో మునిగిన అధికారులేనా?" అనే ప్రశ్నలు ప్రజలలో వినిపిస్తున్నాయి.

"కాంట్రాక్టర్‌కు అండగా నిలుస్తున్నారా?" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, అధికారులు కళ్లుమూసుకుని చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నా కూడా చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీఅవినీతిఉందనేఅనుమానాలువ్యక్తమవుతున్నాయి

**."ప్రజల ఆవేదన:**

"రూల్స్‌ను పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వారికే మద్దతుగా నిలుస్తున్నారు. ఇది ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈనేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, రెవెన్యూ మైనింగ్ శాఖల పనితీరుపై విచారణ జరిపి, అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నల్లగొండ పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్








- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి శరత్ చంద్ర శేఖర్
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
- అతిథులను ముస్లిం మత గురువులు శాలువాలతో సన్మానించారు

**జనసముద్రం న్యూస్ మర్చి 17.నల్గొండ జిల్లా**

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్రత మనసులను కలిపేశక్తిఅనికలెక్టర్ తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికీ చేరే విధంగా ఏర్పాట్లు చేశామని

జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో రంజాన్ పండుగ నిర్వహించుకోవాలని తెలిపారు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న వారికి పోలీస్ శాఖ తరపున దావతే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకం

పోలీస్‌శాఖఎల్లప్పుడూ ప్రజల కోసం అందుబాటులో ఉంటుందని హామీ

యువత తప్పుదారులు పడకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపు

జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ డిఎస్పి కే శివరాం రెడ్డి, దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, సీఐలు, ఎస్సైలు, నల్గొండ డిప్యూటీ మేయర్ ఆమెర్ ,నల్లగొండ కార్పొరేటర్లు, పట్టణ పుర ప్రముఖులు ముస్లిం మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి, పట్టాభిషేకం ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్.







**జనసముద్రం న్యూస్ మార్చి 17**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం .**

మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన జిల్లా ఎస్పి రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటిడిఎ పి.ఓ రాహుల్, శిక్షణా కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావుతో కలిసి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకంఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

శ్రీరామనవమి ఉత్సవాలు జిల్లా ప్రతిష్టకు భంగం కలగకుండా విఐపి లకు, పర్యాటకులకు మరియు భక్తులకు ప్రతిబింబంగా నిలిచే విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ప్రధాన రహదారులు, ఆలయ మార్గాల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రతను కచ్చితంగా పాటించాలని, భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా మార్గాలను సజావుగా ఉంచాలని తెలిపారు. భక్తులకు తగినంత తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఆహార భద్రత అధికారులు హోటళ్ళు, అన్నదాన కేంద్రాలలో నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

వైద్య శాఖ అధికారులు ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఏరియా ఆసుపత్రిలో 30 పడకలను సిద్ధంగా ఉంచాలని, దర్శన లైన్ల వద్ద ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం అదనపు అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన రక్త నిల్వలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని సూచించారు.

విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు అవసరమైన జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, ఫైర్ శాఖ అధికారులు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఐటీసీ సంస్థ చేపడుతున్న బ్రిడ్జ్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అలాగే అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి ఉత్సవాల నాటికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తలంబ్రాలు తీసుకునే సమయంలో భక్తుల రద్దీని నియంత్రించాలని, సెక్టార్ వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. ఆలయ సిబ్బంది వివరాలను ముందుగానే నమోదు చేసి భద్రతా పరంగా వినియోగించాలని అన్నారు .

పంచాయతీ అధికారులు అనుమతులు లేని ఫ్లెక్సీలు తొలగించి ఆధ్యాత్మిక వాతావరణానికి అనుగుణంగా మాత్రమే ప్రచార సామగ్రి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలు దృష్ట్యా మద్యం దుకాణాలను మూసివేయాలని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో పాల్గొనే వారికి డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వైద్య శాఖ అదనపు వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ద్వారా శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎస్పి తెలిపారు .

అనంతరం మిథిలాస్ స్టేడియంలో శ్రీరామనవమి ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను మరియు మాడవీధులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

# మున్సిపల్ కౌన్సిలర్ లను సన్మానించిన పిన్నెల్లి రమా

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 17:**

మాచర్ల నియోజకవర్గంలోని మున్సిపల్ కౌన్సిలర్ల పదవి కాలం నేటితో ముగియనుంది. వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లకు "అభినందన కార్యక్రమం" నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం చేసి అభినందించిన పిన్నెల్లి రమా సన్మానం చేసి అభినందించారు.

**ఈ సందర్భంగా పిన్నెల్లి రమా మాట్లాడుతూ..**

ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు,ఈ కాల వ్యవధిలో సామాన్య ప్రజలకు సంక్షేమం కానీ,అభివృద్ధి కానీ చేసింది శూన్యమన్నారు.గడిచిన 20 నెలలుగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మానాయకులనీ, కార్యకర్తలునీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ఈ కూటమి ప్రభుత్వం మా పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లను ఎన్ని ఇబ్బందులు పెట్టిన,ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీనే నమ్ముకొని ఉన్న ప్రతి ఒక్క కౌన్సిలర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కష్టకాలంలో పార్టీకి,మన నాయకులు పిన్నెల్లి సోదరులకి తోడుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...






# బోడ్మట్‌పల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి





**జనసముద్రం న్యూస్ , మార్చి 17 టేక్మాల్**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ బొడ్మెట్ పల్లి గ్రామంలో ఈరోజు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 16/03/2026 నుండి 31/03/2026 ఈ 15 రోజులు ఇంటి పన్ను వసూలు పై స్పెషల్ కార్యక్రమం ఉంది కావున ఈరోజు మన గ్రామంలో ఇంటి పన్ను బకాయి ఉన్నవారి తో మాట్లాడి ప్రభుత్వం చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలకు వివరిస్తూ పనులు కట్టే విధంగా చూడాలి అని తేదీ 17/03/2026 మంగళవారం ఉదయం 10 గంటలకు బోడ్మట్‌పల్లి గ్రామంలో ఒక స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# పవిత్రమైన రంజాన్ పండుగకు రంజాన్ తోఫా.

## ప్రతి ఒక్కరు సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని:- ముచ్చల మనోజ్ కుమార్





**జనసముద్రం న్యూస్ , యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణశీ లో స్థానిక 35వార్డ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముచ్చల మనోజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో వార్డ్ లో ని దాదాపు 60 కుటుంబలకు రంజాన్ తోఫా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు రంజాన్ పండుగ దానిక పేద లేకుండా ప్రతి ఒక్కరు సంతోషం జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో దీపక్ ఎండీ సలీమ్ నిషత్ అఫ్రోజ్ ఇంతియాజ్ సల్మాన్ వహీద్ షఫీ చందు ఖలీల్ జుబేర్ ఫెరోజ్ తదితరులు పాల్గున్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**తిరువూరు మార్చి 17, జనసముద్రం న్యూస్ న్యూస్**


ఎన్‌టీఆర్ జిల్లా డీఎస్ఓ గారి ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆధ్వర్యంలో తిరువూరు మండలం, జి.కొత్తూరు గ్రామంలోని రేషన్ షాప్ పీడీ ఎస్ డిటి, రెవెన్యూ సిబ్బంది తనిఖీ చేశారు. అయితే రేషన్ బియం ను ఏరే ఇంటిలో నిల్వ ఉంచడంతో 65 బస్తాల బియ్యాన్ని వాటిని సీజ్ చేశారు.

ఈసరుకును బ్లాక్ మార్కెట్‌కు తరలించేందుకు ఉంచినట్లు గుర్తించి సంబంధిత వ్యక్తిపై 6ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు కూడా నమోదు చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.



# రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం

## - మండల వ్యవసాయ అధికారిని నర్మదా



రైతులకు కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**(జనసముద్రం న్యూస్ ), మార్చి 17:**

జిల్లాలోని సుజాతనగర్ మండలం పరిధిలోగల పాత అంజనాపురం రైతు వేదిక లో ప్రకృతి వ్యవసాయం పై మంగళవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని నర్మద మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంలో మెలకువలు నేర్చుకొని అధిక ఉత్పత్తిని పొంది అభివృద్ధి పథంలో రైతులు చేరుకోవాలని అన్నారు . అనంతరం రైతులకు కిట్లను పంపిణీ చేశారు . రైతు భరోసా కు రైతులు దరఖాస్తు చేసుకోవాలని, కొత్తగా పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పెట్టుబడి సహాయం కింద పంపిణీ చేసే రైతు భరోసా కోసం, ఇటీవల కొత్తగా ఫిబ్రవరి 28, 2026 వరకు పట్టా వచ్చిన రైతులు, వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలను, వ్యవసాయ శాఖ కార్యాలయం అందజేసి, రైతు భరోసా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి లక్ష్మి, ఏ ఈ ఓ నరసింహ, హార్టికల్చర్ ఆఫీసర్ దేవి ప్రసాద్, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, రైతులు అమ్ము, భాగం కృష్ణ పాల్గొనారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram